# ఇంటర్వ్యూ



★

రచన : శ్రీ రామ్‌చంద్

పృదవాని కడుపులో మంటలా మండిపోతోంది ఎండ.

ప్రియుని రాకకై ఎదురుచూసి, ఎదురుచూసి అలసి పోయి విసిగిపోయి అలిగి మూతి ముడుచుకూర్చున్న ప్రేయసిలాగ చెట్లన్నీ కదలక మెదలక నిల్చున్నాయి.

వీధిలో జనం ఒకరూ లేరు. ఎండకు జడిసి ఎవరికి వారే ఇల్లు కదల కూర్చున్నారు విసనికర్రలు పట్టుకొని.

అప్పుడే వీధిలోంచి, తిరిగితిరిగి అలసిపోయి, చెమటలు కక్కుకొని వచ్చిన గోపాలం ఊసురని నిట్టూరుస్తూ కుర్చీలో చతికిలబడ్డాడు.

ముఖంమీద చెమట కారుతున్నాయి. ఒంటినుంచి ఆవిరి చిమ్ముతున్నట్లు వేడిగా ఉంది. జేబులోంచి కర్చీఫ్ తీసి ముఖమంతా తుడుచుకున్నాడోసారి. షర్టు బటను రెండుండ దీసి ఉఫ్‌మని ఒకసారి ఊదుకున్నాడు గుండెలమీద. అంతటితో తనివి తీరక టేబిల్ మీదున్న విసనికర్రతీసి విసురుకోటం మొదట్టాడు. గొంతు ఆరిపోయి దాహం అన్పిస్తుంది. కాని తిరిగితిరిగి అలసి అలసివచ్చాడే మోకాళ్ళు లాగుతుంటే లేవ బుద్ధి కాలేదు.

“ఏమేవ్ సుజా! కాసిని మంచినీళ్ళు తెచ్చి పెట్టు కూజాలోనివి” అన్నాడు చెల్లెల్ని కేకేసి.

సుజాత గత ఏడే స్కూల్ ఫైనల్ ప్యాసయి కాలేజీలో చేరేస్తోమతు లేక మానేసింది అంతటితో. ఆమెకు పదహారేండ్లు చక్కటి రూపం. మంచి చలాకీగా ఉంటుంది. అన్నటికన్నా అన్నయ్యంటె అభిమానం.

అప్పుడే మగతగా నిద్రపడుతూన్న ఆమెకు గోపాలం కేకతో నిద్ర తేలిపోయింది. కాస్త బిరుగ్గా లేచి వెళ్ళి నీళ్ళ గ్లాస్తో తెచ్చి ఇచ్చింది.

“ఏం నాయనా! కృష్ణస్వామిగారేమన్నారూ!” అన్నది కొడుకెళ్ళిన పనేమయిందోనన్న ఆతృతతో గోపాలం తల్లి.

“ఏమంటాడు! ఎక్కడా వేకెన్సీలు లేవన్నాడు. వేకెన్సీలువస్తే తప్పకుండా ఇస్తాడు, నాన్నగారు అంటే చాలా అభిమానంట ఆయనకి. అప్పుడప్పుడు కనిపిస్తూండు అన్నాడు”

గోపాలంకి చిరాకు కోపం వచ్చిందతనిమీద. తనిన్ని రోజులు వాడింటికి తిరిగితే వాడదా చెప్పేది.

“పోనీలే నాయనా! అంతమాటన్నారు అదేచాలు. వేకెన్సీలు లేకపోతే అతనుమాత్రం ఏంచేస్తాడూ! ఇంతకీ మన రోజులు బాగులేవు”

ఆవిడ లోపలి కెళ్ళిపోయింది నిరాశగా. కొడుకేదో ఉద్యోగం దొరికిందని శుభ వార్త తెస్తాడనుకుందావిడ. ఆవిడ ఆశ నిరాశే అయింది.

ఇంతలో పోస్ట్ సార్! అన్న కేక విన్పడింది గోపాలానికి.

మామూలుగా కవరుచించి చూసిన గోపాలం ఒక్కసారి ఎగిరి గంతేశాడు. ఇంతదాక అతని హృదయంలో గూడు కంటుకున్న నిరాశంతా ఒక్కసారి ఉఫ్‌మని ఊదినట్లు ఎగిరిపోయింది. అతని మనస్సానందాబ్ధిలో తేలిపోతూంది.

అది ఓ పెద్ద కంపెనీనుంచి ఇంటర్వ్యూకి రమ్మని వచ్చిన కాల్ లెటరు. గోపాలం తేది చూశాడు. రెండు రోజులు తరువాత ఇంటర్వ్యూ!

గోపాలం మనస్సులో ఆశ మొలకెత్తింది. ఈసారి తనకుద్యోగం రావచ్చు. నాలుగైదు సార్లు ప్రయత్నించుడు కాని లాభం లేకపోయింది. కానీసారి ఎలాగైనా సంపాదించాలి మంచి కంపెనీ. జీతం మూడొందలుకు తక్కువుండదు. ఉద్యోగంలో మంచి ప్రాస్పెక్ట్సున్నాయి పైకిరావటానికి. దీన్ని చేయిజారనివ్వకూడదు.

ఎలాగైనా దక్కించుకోవాలి! రెండు రోజులుంది కదా! బాగా చదివి కష్టపడి ఆన్సరు చేయాలి జాగ్రత్తగా. అతని మనస్సులో చన్నలో తేలిపోయిందో క్షణం.

"పాపం నాన్నగారు రిటైరయ్యాకూడా ఆ ట్యుటోరియల్ కాలేజీలో కష్టపడుతున్నారు. పాపం ఈ వయస్సులో హాయిగా ఇంటి పట్టునుండి వేళకింత తింటు రామా! కృష్ణా! అని నిశ్చింతగా కాలక్షేపం చేయవలసింది. తనకుద్యోగం రాగానే ఆయన్ను మాన్పించేయాలి.

"పాపం సుజాతకి కాలేజీలో చేరి చదవాలనెంతో ఇంట్రస్టు. నిజంగా అదెంతో తెలివైంది. స్కూల్ ఫైనల్లో డెబ్బయిపై వొచ్చాయి ఏవరేజి మార్కులు. పాపం దాని ఆశలు అలాగే అడుగంటునయినాయి. దాన్ని వెంటనే కాలేజీలో చేర్పించాలి.

"అమ్మకి మంచి చీరలు కొనాలి. పాపం ఆ వెధవ ముతక చీరల్తో గడుపుకొస్తుంది. మంచి చీరలు కొని పెట్టాలి ఉద్యోగం రాంగానే!"


"భాస్కరుగాడు పాపం చాలా సినిమాలుకి తీసుకెళ్ళాడు. వాడినికనుంచి డబ్బు ఖర్చుపెట్టనీకుండా తనే తీసుకెళ్ళాలి, ఉద్యోగం రాగానే. వాడ్ని నా వెంట ఎమ్.ఎమ్. సినిమాకు తీసుకెళ్ళాలి...

"ఏరా గోపాలం ఎక్కడ్నించిరా ఉత్తరం?" తల్లి ప్రశ్నతో తేరుకుని ఈ లోకంలోపడ్డాడు గోపాలం.

"ఇంటర్వ్యూకి రమ్మని కాల్ లెటర్ వచ్చిందమ్మా!" అన్నాడు ఉప్పొంగిన సంతోషంతో. "పోనీ నాయనా! ఈసారయినా భగవంతుడి దయవల్ల అది కలిసొస్తే మన కష్టాలు గట్టెక్కుతాయి" అంది. "గట్టెక్కడ మేమిటమ్మా! బ్రహ్మాండంగా రాజులాగ గడుస్తుంది" అనుకున్నాడు మనసులో.

★ ★ ★

గోపాలం తండ్రి మధుసూధనరావుగారు గుమాస్తాగా



చేసి రిటైరయ్యారు. ఆయనకు మొట్టమొదట్నించీ కొడుకును ఎలాగైనా పెద్ద చదువు చదివించాలని కోరిక. తనలాగ కొడుకుకూడా గుమాస్తా కాకూడదు. వాడు పెద్ద చదువు చదవాలని, పెద్ద ఉద్యోగం చేయాలని అనుకుంటూండేవారు. కాని ఆయన అనుకున్నట్లు జరగలేదు. ప్రతీవారూ ఎన్నో అనుకుంటారు. ఏదో చేయాలనీ, ఏదో సాధిద్దామని అనుకుంటారు. కాని అందరికీ తామనుకున్నట్లు జరగవు ఏ కొందరికో తప్ప. ఒకవేళ అట్లు తాననుకున్నట్లు జరిగితే వాడెంతో అదృష్టవంతుడనే చెప్పాలి. ఆయననుకున్నట్లు జరగలేదు. దానికివ్యతిరేకంగా జరిగింది. కొడుకుని నానా కష్టాలుపడి బి.ఎ. దాకా చెప్పించారు. గోపాలం ఫైనల్ బి.ఎ. చదువుతూండగా ఆయన రిటైరయ్యారు.

గోపాలం బి.ఎ. ప్యాసయినాక ఇంక చదివించటానికాయనకి శక్తి క్షీణించింది. ఒకవైపు ఇల్లు గడవటమే కష్టంగా ఉంది. ఇంక యూనివర్సిటీ చదువంటే మాటలా! బోలెడంత డబ్బుతో పని. అందుచేత ఇష్టంలేకపోయినా కొడుకు చదువు మాన్పించవలసి వచ్చింది. ఇల్లు గడవటానికి మరోదారిలేక ట్యుటోరియల్ కాలేజీలో టీచర్‌గా చేరారు. గోపాలం డిగ్రీ అందుకున్న దగ్గర్నించీ ఉద్యోగాలవేట మొదలెట్టాడు. ఆరోజు...కాన్వొకేషన్ రోజు...గోపాలం డిగ్రీ తీసుకున్నాడు. డిగ్రీ చేత్తోపట్టుకొని టోపీ, గౌనుతో ఫొటోకూడా తీయించుకున్నాడు. ఆరోజు అతని మనస్సు అవధిలేని ఆనందంలో మునిగిపోయింది. తనెన్నాళ్ళనుంచో పడ్డ శ్రమఫలం ఆరోజు దక్కింది. తనకింక ఫర్వాలేదు...తను బి.ఎ. ప్యాసయ్యాడు. ఎవడైనా తన డిగ్రీచూసి కళ్ళకద్దుకుని మరీ ఉద్యోగం ఇస్తాడనుకున్నాడు. తన నేమ్ ప్లేట్ మీద గోపాలరావు బి.ఎ. అని తగిలించుకోవచ్చని మురిసిపోయాడు. కాని అప్పుడతనికి తెలీలేదు. రికమండేషను లేనిదే తన డిగ్రీ కళ్ళకద్దుకోవటం కాదుకదా, కళ్ళతోకూడా ఎవడూ చూడ్డని, అది తన నేమ్ ప్లేటుమీద తగిలించుకోందుకే పనికొస్తుందని. ఒకసారి రోడ్డుమీదనుంచి నడచుకొంటు వస్తున్నాడు, గోపాలంకి హటాత్తుగా ఎదురుపడ్డాడు చిన్ననాటి స్నేహితుడు సూర్యం.

గోపాలం, సూర్యం, ఫస్టు ఫారమ్‌నుంచీ స్కూలు ఫైనల్ దాకా చదివారు. సూర్యం పరీక్ష పోవటంతో అతని చదువుకి ఫుల్‌స్టాప్ పడింది. తరువాత సెప్టెంబరులో ప్యాసయి ఉద్యోగాన్వేషణలో పడ్డాడు సూర్యం. కాని అతన్ని ఏ ఉద్యోగం వరించలేదు.

"ఏరా! సూర్యం! ఏంచేస్తున్నావ్! ఎక్కడైనా పనిచేస్తున్నావా మరీ నల్లపూసయిపోయావ్!" పల్కరించాడు గోపాలం. లేదురా! పనీలేదూ, పాటులేదు. ఇంకా అన్వేషణలోనే ఉంది, అవును ఇంకనీ సంగతి ఏమిటి?" తిరిగి ప్రశ్నించాడు.

"నేనా! ఇంటర్వ్యూలకు మాత్రం వెళ్తున్నాను, కాని ఇప్పటిదాకా ఉద్యోగం మాత్రం రాలేదు"

నాకు తెలీదురా! ఇప్పుడు మరీ అన్యాయం అయిపోతూంది రోజురోజుకీ, ప్రతీ ఉద్యోగానికీ ఉత్తరమో లేక దక్షిణో ఉంటేకాని రాదు. ఇంటర్వ్యూకిమాత్రం పిలుస్తారు పేరుకి అది అంతా ఉట్టిదే వారిక్కావలసిన వారిని మెందే నిర్ణయించుకుంటారు. ఈ ఇంటర్వ్యూలు అవి కంటితుడుపుకి మాత్రమే! ఏమిటో మనలాంటి వాళ్ళకెప్పుడు దొరుకుతుందో ఇలాగుంటే. ఈ దేశం ఎప్పటికి బాగుపడుతుందో?"

ఒరే అన్నట్టు మర్చిపోయా! ఎల్లుండి ఓకంపెనీనుంచి ఇంటర్వ్యూకి రమ్మని 'కాల్' వచ్చింది అన్నాడు గోపాలం, "గుడ్! అదృష్టవంతుడివి! ఏమయినా రికమండేషనుపట్టావా!" "లేదురా! నాకెవరూ తెలుసున్నవారుకూడా లేరు. బాగా ప్రిపేరవుతున్నాను. తరువాత మన అదృష్టం" అన్నాడు. "సరే! విష్ యు బెస్ట్ ఆఫ్ లక్! వస్తాన్రా తర్వాత కలుస్తా!" అనేసి వెళ్ళిపోయాడు.

★ ★ ★

గోపాలం పట్టుదలగా కన్పించిన ప్రతీ జనరల్ నాలెడ్జి పుస్తకాలన్నీ చదవటం మొదలెట్టాడు. అతని [illegible] ఉద్యోగం సంపాదించాలనే పట్టుదల అధికమయింది. రాత్రికూడా పట్టుదలగా చదవటం మొదలెట్టాడు. అంతవరకూ మేలుకొని చదవకురా, ఆరోగ్యం పాడవుతుందని తండ్రి గోలపెడుతున్నా విన్పించికోకుండా. గోపాలానికేదో తనమీద తనకే గట్టి నమ్మకం ఏర్పడింది. మనసులో ఏమూలనుంచో ఆశ పొడచూపుతుంది తనకే దస్తుందని.

ఆఖరి కారోజు రానే వచ్చింది. అది అందరికీ మామూలుగా వచ్చిన రోజు. కాని గోపాలునికిమాత్రం ప్రత్యేకమయిన రోజు. అతనెన్నాళ్ళనుంచో ఎదురు చూడగా వచ్చినది ఆ రోజు. అతనెనాళ్ళనించో కంటున్న కలలు పండబోయే రోజు. అతని భవిష్యత్తుకు బంగారుబాట వేసేరోజు.

ఆరోజు పది గంటలకు ఇంటర్వ్యూ. గోపాలం అరగంట ముందరే చేరాడు ఆఫీసు. అతనాఫీసు చేరేసరికప్పటికే ఓపదిమందిదాకా కూర్చుని వున్నారు. వారిచేతిలో సర్టిఫికేట్లున్న ఫైల్సుచూసి వారు ఇంటర్వ్యూకేనని అర్థమయింది గోపాలంకి. గోపాలం వెళ్ళి ఓ బల్లమీద కూర్చున్నాడు ఫైలు ఒడిలో పెట్టుకుని. చుట్టూచూశాడు ఓమారు. చాలా పెద్ద బిల్డింగ్. మొసాయిక్ ఫ్లోరింగ్ తో చాలా నీట్ గా అప్ టు డేట్గా వుంది. చాలా పెద్ద ఆవరణ వుంది. ఎంట్రెన్సు గేటు వద్ద రెండు అశోక వృక్షాలు ఏపుగా పెరిగి డ్యూటీలో వున్న సెంట్రీలాగ నిలబడి వున్నాయి. క్రోటన్సు, గులాబీ, రకరకాల మొక్కలు మంచి ప్లాన్ గా వేయబడి వున్నాయి. తోటమధ్యన చిన్న ఫౌంటైన్ వుంది. ఫౌంటైన్ మధ్య నీలం రంగు కృష్ణ విగ్రహం ముచ్చటగా వుంది. పచ్చగడ్డి ఏపుగా, దట్టంగా పెరిగి తివాచీ పరచినట్లుంది.

ఆఫీస్ రూమ్సను తెల్లగా పెయింటు చేయబడి చేయివేస్తే మన చేతి మురికంటుంకుంటుందేమో అన్పించేటట్లుంది. ఆఫీసర్ రూం ఏర్ కండిషండు చేయబడి వుంది. బెంచీలపై కూర్చున్న అభ్యర్థులు తమలో తామేవేవో మాటాడుకుంటున్నారు.

"ఎలా ప్రిపేరయ్యారండీ!" అడిగాడొకతను ఇంకొకతన్ని.

"ఏం ప్రిపేరవ్వటం అండీ! సిన్సియరుగా మెరిట్ చూసి ఇస్తారనుకుంటున్నారా! వాళ్ళ రికమండేషనుగాడెవడో ఉంటే వాడికే దక్కుతుంది. అంతేకాని మనం ఎంత బాగా ఆన్సరుచేసి వున్నా ప్రయోజనం శూన్యం!"

"అలాగనకండి! మనం కరెక్టుగా ఆన్సర్ చేస్తే ఎందుకురాదు!" అన్నాడో అమాయకుడు. "చూడండి ఎంతమంది వచ్చారో! ఉన్నపోస్టులు చాలా తక్కువ. ఇంక మనకేమిటొస్తుంది! ఏమో నాకు నమ్మకంలేదు" అన్నాడో నిత్యశంకితుడు.

"చూడండీ ఈ రోజుల్లో ప్రతీదానికీ ఓ 'రేటు' అంటు ఉంది. "ధనంమూలం ఇదంజగత్" అందుకే అన్నారు పెద్దలు. డబ్బుతో కొనలేనిది, పొందలేనిదంటు ఏదీలేదు. ఆ డబ్బుతోనే షాజహాన్ తాజ్ మహల్ కట్టించాడు. అమెరికావాళ్ళు రష్యావాళ్ళు చంద్ర మండలాని కెళుతున్నారు. అదిలేకపోబట్టి మనం ఇంకా ఎగరటం లేదు సరికదా భూమిలోకే కృంగి పోతున్నాం. అయినా ఈ డబ్బుంది చూశారూ దానికున్న ఆకర్షణ శక్తి ఏ అయాస్కాంతానికూడా లేదంటే నమ్మండి. డబ్బెవరికక్కరలేదు చెప్పండి! ఇస్తానంటే వద్దనేవాడున్నాడా ఈ లోకంలో! అందుకే ఆడదాన్ని, డబ్బునీచూస్తే బ్రహ్మకైనా పుడుతుందిట రిమ్మ తెగులు. ఇంతకీ చెప్పొచ్చే దేమిటంటే ఆ 'రేటు' మనది కాదనుకుంటే ఆ ఉద్యోగమే కాదు. ఏదైనాసరే మనం కోరుకున్నది మరుక్షణం మన చేతిలో వాలదుటండీ!" అన్నాడో వ్యవహారకర్త.

ఎవరికి తోచినవి వారు మాట్లాడుతున్నారు. కొందరు నిశ్శబ్దంగా కూర్చుని జనరల్ నాలెడ్జి పుస్తకాలు తిరగేస్తున్నారు. కొందరు అమాయిల్తో కబుర్లాడుతున్నారు. గోపాలం నిశ్శబ్దంగా కూర్చున్నాడు ఎవరితోనూ మాటాడకుండా. ఇంతలో కారాగిన శబ్దం వినబడింది. ప్యూన్ గబగబా పరుగెత్తికెళ్ళి సలాంకొట్టి తలుపుతీసి పట్టుకు నిలబడ్డాడు. అందులోంచి ఫుల్ సూటులో వున్న ఓస్థూలకాయుడు బయటకొచ్చాడు. అచ్చం సినిమాలో రామచంద్రరావులాగున్నాడు. తిన్నగా రూములో కెళ్ళిపోయాడు.

గోపాలంకు చికాగ్గా వుంది. అరగంటయింది వచ్చి. ఇంకా మొదలెట్టలేదు ఇంటర్వ్యూ. కూర్చుని కూర్చుని కాళ్ళు లాగసాగాయి. లేచికాస్సేపు వరండాలో తిరిగి మళ్ళా వచ్చి కూర్చున్నాడు.

అరగంట గడిచింది. ఎవరినీ పిలువలేదు ఇంటర్వ్యూకి. గోపాలం కంతకు తనే చిరాకూ, ఆతృత ఎక్కువవుతూంది. అదే పరిస్థితిలో వున్నారు, అక్కడున్నవారంతా.

ఇంతలో ఒకతను వచ్చి లిస్ట్ చదవటం మొదలెట్టాడు. పియూన్ ఒక్కొక్కరినే పంపుతున్నాడు లోపలికి.

అందరూ వెళుతున్నారు. బయటికొస్తున్నారు. కొందరి ముఖాల్లో నిరాశా, దైన్యం నిస్పృహాలు తెలిస్తున్నాయి. మరి కొందరి ముఖాల్లో బాగా చెప్పాం, తప్పకుండా తమకే రావొచ్చు అనే ఆత్మ విశ్వాసంతో కూడిన ఆనందం ప్రస్ఫుటిస్తున్నది.

ఇంతలో గోపాలంని పిలిచారు.


ఒక్కక్షణం గోపాలం గుండెలు దడదడలాడాయి. ఒళ్ళంతా ముచ్చెమటలుపట్టాయి. కబుక్కున కర్చీఫ్ తీసి ముఖం తుడుచుకొని లోపలికి దారితీశాడు. 'గుడ్ మార్నింగ్ సార్!' అన్నాడు గోపాలం లోని ప్రవేశిస్తూనే. 'ఎస్. ఎస్. వెరి గుడ్ మార్నింగ్ ప్లీస్ టేక్ యువర్ సీట్'

'థాంక్యూ సార్'

గోపాలం చెరుగ్గా కూర్చున్నాడు కుర్చీలో. అతని గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి. చదివినవన్ని గుర్తు తెచ్చుకుంటున్నాడు. ఏ ప్రశ్నలడుగుతాడో అవి తెలుసినవయితే ఫర్వాలేదు. లేకపోతే చస్తా 'ఆఁ! మిస్టర్ గోపాలరావ్! ఏం తెప్పించమంటారు కాఫీయా! టీయా! గోల్డ్‌స్పాట్!' అన్నాడు ఆఫీసర


# పిండి రుబ్బే మెషిన్!!

SVE



మిని వైట్ గ్రైండర్

* విద్యుత్ శక్తితో పరిగెత్తె క్రొత్త నమూనా పిండి రుబ్బే మెషిన్.
* ఇంటి పనికీ, హోటల్సుకూ, కేంటీన్ లకు చాలా వుపయోగమైనది.

**Silent Running, Long Life,**

**Mini Wet Grinder For House Use.**

ఇంటి పనులకుగాను "మిని వైట్" పిండి రుబ్బే మెషిన్ రెడీగా వున్నది.

విశేషాంశములు :—చూచుటకు అందముగా వుండును. చిరకాల మన్నిక, నిశ్శబ్దమైన పరుగు, ఖర్చులో తక్కువ.

ఆంధ్ర ప్రదేశానికి సోల్ సెల్లింగ్ ఏజెంట్లు,

శ్రీ బాలాజీ మిల్ స్టోర్సు, 145-ఎ, రాష్ట్రపతి రోడు, సికిందరాబాదు-3 (ఎ.పి.)

: తయారించువారు :

Phone: 32023 & 31577

**Sri Venkateswara Engineering Works,**

54, Mettupalayam Road : : COIMBATORE_641011

# కావలెను

మా ప్రసిద్ధిచెందిన ఆర్ట్‌సిల్క్, కాటన్ కార్పెట్లు బెడ్ షీట్లు, మరియు టవల్సును కమిషన్ పద్ధతిపైన ఆర్డరు బుక్ చేయుటకు ఇండియా అంతటనూ ఏజెంట్లు కావలెను.



: వివరములకు :

**GIRITHAR TEXTILES**

**BHAVANI - 638301.**


కుర్చీలు వెనక్కి జారపడి.

'నో సార్! థాంక్యూ వెరి మచ్!'

గోపాలంకి ఆశ్చర్యం వేసిందొక్కసారి! ఇదేమిటి ఇంటర్వ్యూకి పిల్చి ఈ అతిథి మర్యాద లేమిటి! అనుకున్నాడు. గోపాలంని నేవో ప్రశ్నలడిగాడు ఆఫీసరు.

అన్ని చాలా సింపుల్ క్వశ్చన్స్. టకాటకాగా సమాధానాలిచ్చేడు గోపాలం.

ఇంతలో ఏదో ప్రశ్న అడుగుతూండగా గోపాలం అడిగాడు చెరగ్గా. 'సార్! సార్! నాకీ ఉద్యోగం...'

'డెఫినెట్లీ! తప్పకుండా మీకే!' అన్నాడు ఆఫీసరు కుర్చీలోంచి ముందుకొంగి కళ్ళజోడుతీసి కర్చీఫ్‌తో తుడుస్తూ! గోపాలం కొక్కసారి ఆనందంతో ఎగిరి గంతెయ్యా లనిపించింది. సంతోషంతో అతని హృదయం దూది పింజలా తేలిపోసాగింది. అతని ఆనందం వర్ణనాతీతం. హమ్మయ్య తన శ్రమ ఫలించింది. తన కష్టాలు గట్టెక్కాయి. ఇంక పర్వాలేదు' అనుకొని తీరిగ్గా నిట్టూర్చాడు.

ఇంతలో గణగణా ఫోను మోగింది. ఆఫీసరు ఫోనందుకున్నాడు. 'హలో! ఏస్!! స్పీకింగు!' 'ఓహో! మీరా ఆఁ నమస్కారం! మీ గోపాలరావుని సెలక్ట్‌చేశాను. ఇప్పుడే ఆర్డరు ఇచ్చేస్తాను' '...' 'ఆఫీసరు ముఖంలో చెమటలుపట్టిరొక్కసారి అతని ముఖంలో రంగులు మారాయి. ఒక్కసారి అదిరిపడ్డాడు' 'వ్వాట్టు! ఏమిటి సార్! మీ గోపాల్‌రావు ఇంటర్వ్యూకి రాలేదా! చంపేశారు! మీరిప్పుడు ఫోన్ చేయకపోతే పెద్ద పొరపాటు జరిగిపోయిందేది. ఒకరనుకొని ఇంకొర్ని సెలక్టుచేసి వుందును. రేపు ఇంటర్వ్యూకి తీసుకుని రండి'

'...' 'ఆఁ ఉంటా! నమస్కారం...' ఫోను పెట్టేశాడు ఆఫీసరు.

'మిస్టర్ గోపాలరావ్! మీరిక వెళ్ళొచ్చు! కొద్ది రోజుల్లో మీకు తెలియపరుస్తాం' అన్నాడు ఆఫీసరు ముఖంపై చిరునవ్వు పులుముకొని 'అలాగే సార్! థ్యాంక్యూ సార్' అనేసి బయటపడ్డాడు గోపాలం.

గోపాలంకేమీ పాలుపోలేదు. తనకు తప్పకుండా వస్తుందనుకున్నాడు. ఆఫీసరుకూడా తప్పకుండా ఇస్తానన్నాడు. వెంటనే తర్వాత తెలియపరుస్తాం అన్నాడు. ఇంతలో ఏం జరిగిందో? రోజూ యుగంలా తోచింది గోపాలానికి. ప్రతీ రోజూ పోస్ట్‌మెన్ రాకకై ఎదురు చూడడం మొదలెట్టాడు.

వారంరోజుల తర్వాత అతనికో లెటర్ ఇచ్చాడు పోస్ట్‌మెన్, గోపాలంకు చెప్పలేని ఆనందం కల్గింది. ఆతృతగా విప్పి చూసిన గోపాలం ఒక్కసారి అప్రతిభుడయ్యాడు. ఒక్కసారి నీరసం ఆవరించగా కుర్చీలో కూలబడ్డాడు. అతని ఆశాసౌధాలు కూలిపోయాయి. అతననుకున్నట్లు! 'అది అపాయింటుమెంటు ఆర్డరు కాదు! రిగ్రెట్ లెటర్!'